


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి | మంగళవారం, 18 ఆగస్టు 2026


# బీడీ కార్మికుల పింఛన్లు ఇవ్వాల్సిందే...

- వృద్ధులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు..
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అమలు చేయాలి..
- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి, ఆగస్టు 17: (నినాదం): నాగుల పంచమి సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.. బీడీ కార్మికులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు పెండింగ్‌లో ఉన్న పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన మహిళల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని కోరారు.ఈ డిమాండ్లపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మెట్‌పల్లి పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. 'మాటల్లో సంక్షేమం కాదు.. వృద్ధుల చేతుల్లో పెన్షన్ కావాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం అక్కడి నుంచి కాలినడకన ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులు తదితర వర్గాలకు పింఛన్లు అందించారని అన్నారు. బీడీ కార్మికుల కోసం తొలుత రూ.1,000, అనంతరం రూ.2,000 పింఛన్ అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గతంలో సుమారు 31 వేల మంది బీడీ కార్మికులకు పింఛన్లు అందించామని, మిగిలిన అర్హులైన కార్మికులకు కూడా కనీసం రూ.2,000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల విషయంలో ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని సంజయ్ విమర్శించారు. సంక్షేమం మాటల్లో కాకుండా.. అర్హులైన వారి ఖాతాల్లో నిధుల రూపంలో కనిపించాలని అన్నారు.

# సమ్మక్క-సారలమ్మ దర్శనం..

## ముఖ్యమంత్రితో సమావేశం



భిక్కనూర్,ఆగస్టు17(నినాదం):తిప్పాపూర్ పీఏసీఎస్ చైర్మన్ తిరుపారి భీంరెడ్డి మంత్రి సీతక్కతో కలిసి మేడారంలోని సమ్మక్క-సారలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మేడారంకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్కతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భిక్కనూర్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు తెలిసింది.





# ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపిన మునిసిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..

కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద గల పుట్టకి నాగ చవితి సందర్భంగా పూజలు చేసి పెద్దమ్మ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకృతిని,సమస్త జీవకోటిని పూజించే మన భారతీయ సంప్రదాయంలో నాగుల పంచమికి ఎంతో విశిష్టత ఉంది.ఆ నాగదేవత కరుణాకటాక్షాలు,ఆశీస్సులు మన మున్సిపాలిటీ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ పవిత్ర పర్వదినం మీ ఇంట్లో లక్ష్మీదేవి కటాక్షాన్ని,ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆయురారోగ్యాలు,శాంతి,సమృద్ధి,సంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్,చిట్యాల రమేష్,మంత్రి బాలనర్సింలు,కనకంటి రమేష్,బట్టు నర్సింలు,కాకర్ల ఆశయ్య,కాకర్ల రాజు,నరేష్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు...



## మరో 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి




బుగ్గారం, ఆగస్టు 17 (నినాదం):బుగ్గారం గ్రామానికి మరో 200 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సోమవారం ప్రజావాణిలో అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా అనుమతి పత్రాలు జారీ చేసి, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే బుగ్గారం డబుల్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాల్లో నాణ్యత లోపాల వల్ల నష్టపోయిన వారికి పరిహారం అందించాలని కోరారు. బుగ్గారం మండల సమైక్య, వీఓ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సర్వే నంబర్లు 729, 730లోని ప్రభుత్వ భూమిని గుర్తించి భవనాలకు కేటాయించాలని కోరారు.విజ్ఞాపనలను పరిశీలించిన తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీవో బింగి సురేష్ సంబంధిత శాఖలకు పంపించి నెల రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మోహన్ రెడ్డి



బుగ్గారం, ఆగస్టు 17(నినాదం):బుగ్గారం మండల విద్యాధికారిగా అన్నాడి మోహన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాల రీత్యా బాధ్యతల నుండి తప్పుకున్నారు. దీనితో బుగ్గారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న మోహన్ రెడ్డి మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో విద్యా రంగంలో బుగ్గారం మండలాన్ని అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయులు ఆయనకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, శ్రీలత ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజయ్ కుమార్, సతీష్ రావు, కొమరయ్య, రాజేష్, అశోక్, ప్రకాష్, ఎం ఆర్ సి సిబ్బంది పురుషోత్తం, రాజేష్, హరిత, సమత ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి

### మంత్రి శ్రీహరికి మద్ది చంద్రకాంత్ రెడ్డి విజ్ఞప్తి



భిక్కనూర్,ఆగస్టు17 (నినాదం):గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను మరింతగా ప్రోత్సహించి, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు.ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మద్ది చంద్రకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కామారెడ్డి జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రతిభ కలిగిన యువతను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడంతో పాటు క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకం రాజు పాటిల్ పాల్గొన్నారు.

# ఘనంగా అన్నాభావు సాఠే 106వ జయంతి వేడుకలు

బిచ్కుంద ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం ):మద్నూర్ మండలం తడిహిప్పర్గ గ్రామంలో ప్రజా కవి, సంఘ సంస్కర్త, మహనీయుడు అన్నాభావు సాఠే 106వ జయంతిలి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**నివాళులు అర్పించిన నాయకులు:**
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిజుక్కల్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ సౌదగర్ అరవింద్, గ్రామ సర్పంచ్ సుదర్శన్, కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బాలు షిండేలి హాజరయ్యారు. అన్నాభావు సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి దండలు అలంకరించి ఘన నివాళులు అర్పించారు.

**అన్నాభావు సాఠే ఆశయాలు స్మరణ:**
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "అన్నాభావు సాఠే దళిత, బహుజన వర్గాల కోసం జీవితాంతం పోరాడారు. ఆయన రచనలు, పాటలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయి. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు.

**గ్రామ ప్రజల భాగస్వామ్యం:**
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు



పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నాభావు సాఠే రచించిన పాటలు ఆలపించి ఆయన త్యాగాలను గుర్తు చేసుకున్నారు.చివరగా వచ్చిన వారందరికీ అన్నదానం నిర్వహించారు.

# ఖర్గేను అవమానించడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతల నిరసన



కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే ని అవమానించేలా కుల వివక్షను ప్రదర్శించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు.ఏఐసీసీ,పీసీసీ పిలుపు మేరకు,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాలతో కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు భూమని బాలరాజ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఇందిరా చౌక్ వద్ద ధర్నా చేపట్టి,ఖర్గే గారిని అవమానించేలా జరిగిన ఘటనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణం కోసం,రాజ్యాంగం,సమానత్వం,సామాజిక న్యాయం వంటి విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారిని అవమానించేలా జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం,సమాన హక్కులు కల్పించాలన్నదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని,కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి,గోనె శ్రీనివాస్,రాజా గౌడ్,కళ్లెం సత్యం,సాయిలు, కిరణ్,అజ్మత్, దీపక్,లక్కపతిని గంగాధర్ తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

**– బీసీ మహిళలు ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి**
**– దివ్యాంగులు ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి**
**– పట్టణ ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్మణ్**



మెట్‌పల్లి, ఆగస్టు 17: ( నినాదం):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్మణ్ కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన బీసీ వర్గాల మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కోసం, దివ్యాంగులు ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే ప్రజలకు సహాయం చేసేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ప్రజాసేవ కోసమే జువ్వాడి నర్సింగరావు తనకు బాధ్యతలు అప్పగించారని, పట్టణ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం లేదా ఇతర సమస్యలపై తనను సంప్రదించవచ్చని జెట్టి లక్ష్మణ్ తెలిపారు.

# పుట్టలకు పాలాభిషేకాలు..

### భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

బిక్కనూర్, ఆగస్టు17(నినాదం): నాగుల చవితి సందర్భంగా సోమవారం మండలంలోని వివిధ నాగదేవతల ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఉదయం నుంచే మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం భక్తులు ప్రార్థనలు చేశారు. ఆలయాల వద్ద భక్తుల రద్దీ నెలకొనడంతో పండుగ వాతావరణం కనిపించింది.



రేణుకా మాత ఆలయం వద్ద పుట్టలో పాలు పోస్తున్న భక్తులు.



# జాజాల సురేందర్ హౌస్ అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం



కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ చేపట్టిన ధర్నా కామారెడ్డి లో ఉద్రిక్తతకు దారి తీసింది.లింగంపేటలో ధర్నాకు వెళ్తున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ను పోలీసులు కామారెడ్డిలో హౌస్ అరెస్ట్ చేశారు.

**భారీ బందోబస్తు..**

జాజాల ఇంటినుంచి బయటకు కదలకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.దాంతో నియోజకవర్గంలోని ఇతర మండలాల నుంచి నాయకులు పెద్దఎత్తున జాజాల ఇంటికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు.కామారెడ్డి పట్టణంలో ధర్నా ముగించుకుని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబోద్దీన్ ఆధ్వర్యంలో నేతలు జాజాల ఇంటికి చేరుకుని జాజాల సురేందర్ను ఇంటినుంచి బయటకు తీసుకురావడంతో పోలీసులు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు.అనుకోని ఘటనతో అప్రమత్తమైన పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించారు.పోలీసులను తోసుకుంటూ బీఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు.ఈ క్రమంలో పోలీసులు,బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

**జాతీయ రహదారిపై..**

బీఆర్ఎస్ నాయకులు పాత జాతీయ రహదరిపైకి చేరుకుని ఇంటర్నేషనల్ హోటల్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ప్రభుత్వానికి,సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేనిఫెస్టోలో లేకున్నా షాదీ ముబారక్,కల్యాణ లక్ష్మి పథకాల ద్వారా పేదింటి ఆడబిడ్డలకు సాయం చేశామని గుర్తు చేశారు.అలాంటి పథకాన్ని ఈ ప్రభుత్వం అమలు చేయడం ఇష్టం లేక వాళ్ళ మనుషులే కోర్టులో కేసు వేశారని ఆరోపించారు.దానికి ప్రభుత్వం కౌంటర్ ఇవ్వకపోవడంతోనే కోర్టు 6 వారాల పాటు నిలిపి వేసిందన్నారు.ప్రభుత్వం చేతకాని తనం వల్లే పథకం ఆగిపోయే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.వెంటనే కోర్టులో కౌంటర్ వేసి పథకాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తుంటే కేవలం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కార్యకర్తలు,నాయకులను అడ్డుకోవాలని సీఎం చెప్పారా..?ఎమ్మెల్యే చెప్పారా అని ప్రశ్నించారు.ఉద్యమాల గడ్డ ఎల్లారెడ్డి అని, ఉద్యమాలు చేసిన చరిత్ర తమదని,ఎంతమంది పోలీసులను అడ్డుకున్నా భయపడేది లేదని స్పష్టం చేశారు.

### బిక్కనూర్ ప్రజావాణిలో

## ప్రజా సమస్యల వెల్లువ

బిక్కనూర్, ఆగస్టు17(నినాదం):ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా బిక్కనూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 25 ఫిర్యాదులు అందినట్లుఎంపీడీఓ కార్యాలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పట్టాదారుల సమస్యలు, భూ వివాదాలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు, ఇతర ప్రజా సమస్యలకు సంబంధించి ప్రజలు వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పట్టణానికి చెందిన అందె మహేందర్ రెడ్డి, కోర్టు పరిధిలో విచారణలో ఉన్న అన్న తమ్ముళ్ళ స్థలంలో అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సవిత, ఎమ్ఆర్ఓ సునీత, ఎంపీఓ రాజ్‌కిరణ్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.




### ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్

## విగ్రహ ఏర్పాటు హర్షణీయం.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్.



కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్ష్యం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ 366 జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు18వ తేదీన సాయంత్రం 4గంటలకు ఆవిష్కరించనున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో గౌడ కులస్తులకు సరైన గౌరవం దక్కిందనడానికి ఇదే నిదర్శనమన్నారు ప్రజా ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు మాట ఇచ్చి తెలంగాణ అమరవీరుల స్మారక జ్యోతి పక్కన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి గౌడ సోదరులు ఎల్లపుడు రుణపడి ఉంటారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కు,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ కు,బీసీ,సంఘాల గౌడ సంఘాల ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు,సామాజిక సమానత్వం,ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ పెద్ద సంఖ్యలో జిల్లాలోని గౌడ సోదరులందరూ హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన కోరారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపు



గోదావరిఖని ఆగస్టు 17 (నినాదం):రామగుండం బి పవర్ హౌస్ గడ్డ దగ్గర ఉన్న విగ్రహం ప్రాంగణంలో జరుపబడుతాయి. కావున అన్ని వర్గాల ప్రజలు గౌడ బంధువులందరూ ఉదయం తొమ్మిది గంటలకు అక్కడికి రావాల్సిందిగా కోరారు.మరియు ఈ సంవత్సరము తెలంగాణ ప్రభుత్వము సర్దార్ సర్వాయి పాపన్న వేడుకలను అధికారికంగా చేయడానికి నిర్ణయించిహైదరాబాద్ ట్యాంకుబండ్ వద్ద విగ్రహ ప్రారంభ కార్యక్రమం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేస్తున్నారు. దీనికి మన గౌడ బంధువులు అందరిని బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు గోప రాష్ట్ర నాయకులు ఆహ్వానిస్తున్నారు మనము మన ప్రాంతం నుండి అధిక సంఖ్యలో వెళ్లడానికి రావలసిందిగా పిలుపునిచ్చారు .రేపటి జయంతి వేడుకల్లో పాల్గొనాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి గారికి కలిసి ఆహ్వానించడం అయినది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంతు గౌడ్ కోట రవి గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ నాగభూషణ్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్తాళ్లపల్లి కృష్ణ గౌడ్ గోపగోని నవీన్ గౌడ్ కార్పొరేటర్లు బొడిగ భరత్ గౌడ్ బాలసాని తిరుపతి గౌడ్ శ్రీ శెట్టి సతీష్ గౌడ్ పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమం లో గోపా నాయకులు మండ రమేష్ గౌడ్గోప జిల్లా ప్రెసిడెంట్,బంధారపు యాదగిరి గౌడ్,గోప జిల్లా జనరల్ సెక్రెటరీ,కొక్కిస దేవేందర్ గౌడ్ , జిల్లాకోశాధికారి పాల్గొన్నారు

## బీడీ కార్మికుల పింఛన్లు ఇవ్వాల్సిందే...

మొదటి పేజి తరువాయి

బీడీ కార్మికులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అలాగే పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిరాటంకంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద గర్భిణులు, బాలింతలకు గతంలో అందించిన కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ కార్యక్రమాలను కూడా పునరుద్ధరించాలని అన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ.. పెండింగ్‌లో ఉన్న పింఛన్లు, వివాహ సాయం తదితర నిధులను త్వరితగతిన విడుదల చేయాలని ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీడీ కార్మికులు, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.



### ట్యాంక్ బండ్‌పై పాపన్న గౌడ్

## విగ్రహ ఏర్పాటు హర్షణీయం

### జై గౌడ్ ఉద్యమం కల్లుగీత సంగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చేన్నంగారి మహేష్ గౌడ్.



కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్ష్యం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ 366 జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు18వ తేదీన సాయంత్రం 4గంటలకు ఆవిష్కరిం చనున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో గౌడ కులస్తులకు సరైన గౌరవం దక్కిందనడానికి ఇదే నిదర్శనమన్నారు ప్రజా ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు మాట ఇచ్చి తెలంగాణ అమరవీరుల స్మారక జ్యోతి పక్కన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి గౌడ సోదరులు ఎల్లపుడు రుణపడి ఉంటారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కు,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ కు,జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్,బీసీ,సంఘాల గౌడ సంఘాల ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు,సామాజిక సమానత్వం,ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ పెద్ద సంఖ్యలో జిల్లాలోని గౌడ సోదరులందరూ హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన కోరారు.

## బిక్కనూర్ పోలీసుల చాకచక్యం..

### వాహనాల తనిఖీల్లో ఇద్దరు అనుమానితుల అదుపు..

### మూడు బైక్‌లు స్వాధీనం



బిక్కనూర్,ఆగస్టు17(నినాదం):బిక్కనూర్ టోల్ ప్లాజా సమీపంలో నిర్వహించిన వాహనాల తనిఖీల సందర్భంగా బైక్ దొంగతనాలకు సంబంధించిన కేసును బిక్కనూర్ పోలీసులు ఛేదించినట్లు తెలిపారు. ఈ కేసులో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మూడు బైక్‌లు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం.. రాజంపేట మండలానికి చెందిన ఇద్దరు సోదరులు బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద ఒక బైక్‌ను, అహ్మద్ కళాశాల సమీపంలో మరో బైక్‌ను అపహరించినట్లు విచారణలో గుర్తించినట్లు తెలిపారు. గతంలో మరో బైక్ దొంగతనానికి కూడా వారు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. దొంగిలించిన వాహనాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా బిక్కనూర్ టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో వారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.అనుమానితుల వద్ద నుంచి మూడు బైక్‌లతో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతర దొంగతనాల్లో వారి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బిక్కనూర్ ఎస్‌హెచ్‌ఓ అనిల్ తెలిపారు.

## 19 న విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నా.

### పోస్టర్ ఆవిష్కరణ



కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ ఏప్రిల్ 2026 నుండే జరగాల్సి ఉండగా యాజమాన్యం ఇంతవరకు స్పందన లేకుండా,కనీసం కమిటీనైనా నియమించలేదని ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు తెలిపారు.ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులందరు చలో విద్యుత్ సౌదా కు పిలుపు నివ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ లో భాగంగా కామారెడ్డి జిల్లా విద్యుత్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బోయ కమలాకర్ మాట్లాడుతూ పి.ఆర్.సి అనేది విద్యుత్ కార్మికుల ప్రాథమిక హక్కుఅని అన్నారు.ఈపీఎఫ్ నుంచి జిపిఎఫ్ కు మార్చాలని,సాధారణ బదిలీలు పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు,ఆర్టిజన్ కు ఏపీ ఎస్ఈ బి రూల్ ను అమలు పరచాలని,డిమాండ్ చేస్తూ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో నీ ప్రతీ విద్యుత్ ఉద్యోగి విధిగా మహా ధర్నాకు హాజరు కావాలని కోరారు.ధర్నా ఆవిష్కరణ కార్యక్రమం లో విద్యుత్ ఉద్యోగులు మెహెర్ బాబా,లక్ష్మి నర్సింహా,ప్రదీప్ కుమార్ తో పాటు 100 మంది విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్.



జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం):బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలో చోటుచేసుకుంది. వీణవంక పోలీసుల వివరాల ప్రకారం ఘన్ముక్ల గ్రామానికి చెందిన గాజుల సమ్మయ్య తన వ్యవసాయ పొలం సొంత ట్రాక్టర్ తో దున్ని ట్రాక్టర్ అక్కడే ఉంచాడు.రెండు రోజుల తరువాత వెళ్లి చూడగా తన ట్రాక్టర్ నుండి బ్యాటరీ తొలగించబడి ఉండటంతో ఈ నెల 15న స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు.ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా కొలిపాక శ్రీకాంత్ అనే వ్యక్తి బ్యాటరీ దొంగిలించినట్లుగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన పోలీస్ సిబ్బంది నెల్లిమోహన్ వెంకట్ రెడ్డిలను ఎస్సై ఆవుల తిరుపతి అభినందించారు.

## ఆర్థిక ఇబ్బందులతో

## రైలు కిందపడి వ్యక్తి మృతి



జమ్మికుంట, ఆగస్టు 17 (నినాదం):ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుల్లి సంపత్(50) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు భరించలేక సోమవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంపత్ ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఒక సూసైడ్ నోట్ లో తన తల్లిదండ్రులతో పాటు తన తమ్ముడు ఇంటికి సంబంధించిన విషయంలో గత కొద్ది సంవత్సరాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని తాను చనిపోయిన తర్వాత నైనా ఆ ఇల్లును తన పిల్లలకు చెందేలా చేయాలంటూ సూసైడ్ రాసినట్లు రైల్వే పోలీసులకు తెలిపారు. మృతుడి భార్య తన భర్త ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

# ఘనంగా నాగుల పంచమి పండుగ సంబరాలు

### భక్తులతో కిటకిటలాడిన శివ నాగ మందిరం

నినాదం బిచ్కుంద ప్రతినిధి ఆగస్టు 17 : శ్రావణ మాసంలోని ముఖ్యమైన పర్వదినం నాగుల పంచమిని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

**శివ నాగ మందిరంలో ప్రత్యేక పూజలు:**

పట్టణంలోని శ్రీ శివ నాగ మందిరం ఉదయం నుండే భక్తులతో కిటకిటలాడింది. నాగదేవత విగ్రహానికి, పుట్టకు పసుపు, కుంకుమ, పాలు, బిల్వదళాలతో అర్చనలు చేశారు. మహిళలు ఉపవాసాలు ఉండి సంతానం, కుటుంబ సుఖశాంతుల కోసం నాగదేవతను మొక్కుకున్నారు. పాము కాటు నుండి రక్షణ కల్పించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



**మహా అన్నదాన ప్రసాద వితరణ:**

పండుగ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ నాగ్ సిద్ధార్థ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. వేలాది మంది భక్తులు ప్రసాదం స్వీకరించి నాగదేవత



ఆశీస్సులు పొందారు.ఆలయ ప్రాంగణమంతా భజనలు, దేశభక్తి గీతాలతో నిండిపోయింది. భక్తులు "నాగదేవతకి జై" అంటూ నినాదాలు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### బీడీ కార్మికులకు రూ.4 వేల పింఛన్ ఇవ్వాలి, ....బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్

కరీంనగర్, ఆగస్టు17(నినాదం): కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ, భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల సురేష్ మాట్లాడుతూ, ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద కనీస పింఛన్‌ను రూ.1,000 నుంచి రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కనీస వేతనాల జీవోను సవరించి నెలకు రూ.25 వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. బీడీ కార్మికులకు నెలకు రూ.4 వేల జీవన భృతి కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.30 వేలకు, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం వేతన పరిమితిని రూ.21 వేల నుంచి రూ.42 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులపై మున్సిపల్ అధికారుల వేధింపులను అరికట్టి, సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి వారికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు



నిర్లక్ష్యం వహిస్తే బీఎంఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, రేణికుంట శంకర్, నక్క అరుణ్, నోముల ప్రసాద్, విష్ణు, ఆకుల తిరుపతి, మురళి, రవి, కుమార్, శ్యామల, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల చోరీ కేసును ఛేదించిన భిక్నూర్ పోలీసులు.

### ఇద్దరు నిందితుల అరెస్ట్.

### వివరాలు వెల్లడించిన బిక్నూర్

### ఎస్.హెచ్.ఓ అనిల్.

కామారెడ్డి రూరల్,ఆగస్టు 17 ( నినాదం ) : భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనం చోరీకి గురైన ఘటనపై ఫిర్యాదు అందడంతో భిక్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఫిర్యాదుదారుడు రస్మాయి రమేష్ రావు,తండ్రి:కిషన్,నివాసం:అరేపల్లి.తేదీ 13-08-2026న రాత్రి సుమారు 09:30 గంటలకు ఫిర్యాదుదారుడి అన్నగారు రస్మయ్య రాజు, భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద ఫిర్యాదుదారుడికి చెందిన గ్లామర్ ద్విచక్ర వాహనం నంబర్ టిఎస్16ఈడి9299ను పార్కింగ్ చేసి వెళ్లారు.మరుసటి రోజు 14-08-2026 ఉదయం సుమారు 05:30 గంటలకు తిరిగి వచ్చి చూడగా ద్విచక్ర వాహనం కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ వాహనం ఆచూకి లభించలేదు.దీంతో గుర్తుతెలియని వ్యక్తులు తన ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి తీసుకెళ్లి ఉంటారని ఫిర్యాదు చేయగా,భిక్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం మరియు ఇతర ఆధారాలను విశ్లేషించి,ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు గుర్తించారు.తేదీ 17-08-2026న చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో భిక్నూర్ టోల్ గేట్ వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల వివరాలు**

1.శివరాత్రి శంకర్,తండ్రి:సిద్దరములు,నివాసం:శివాయిపల్లి,రాజంపేట మండలం. 2.శివరాత్రి కృష్ణ,తండ్రి:సిద్దరములు,నివాసం: శివాయిపల్లి,రాజంపేట మండలం.విచారణలో నిందితులు ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద ప్యాషన్ ప్లస్ (ఏపీ10 ఏపీ0322),అహ్మద్ కాలేజ్ సమీపంలో గేట్ తాళం పగలగొట్టి గ్లామర్ (టీఎస్16ఇడి9299),అలాగే గతంలో బజాజ్ బాక్సర్ (ఏపీ29సి7122) ద్విచక్ర వాహనాలను



చోరీ చేసినట్లు విచారణలో వెల్లడించారు.

**స్వాధీనం చేసుకున్న వాహనాలు,వస్తువులు.**

ప్యాషన్ ప్లస్ – ఏపీ10ఏపీ0322,గ్లామర్ – టీఎస్ ఈడి9299,బజాజ్ బాక్సర్ – ఏపీ29 సి7122,జీవ కీప్యాడ్ మొబైల్ ఫోన్,రెడ్మీ మొబైల్ ఫోన్,జియోనీ మొబైల్ ఫోన్.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన భిక్నూర్ ఎస్ఐ ఎస్.అనిల్ మరియు పోలీస్ సిబ్బందిని కామారెడ్డి ఎస్పీ అభినందించారు.

# కాంగ్రెస్ నేతల వైఖరిపై బీజేవైఎం నిరసన

### సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి, బీజేవైఎం డిమాండ్

కరీంనగర్, ఆగస్టు 17(నినాదం):వందేమాతరం ఆలాపన సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ కరీంనగర్ భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం కోర్టు చౌరస్తాలో నిరసన చేపట్టారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సంగ నరేష్ మాట్లాడుతూ, ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వందేమాతరం ఆలాపన జరుగుతున్న సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు ఇతరులతో మాట్లాడటం ద్వారా జాతీయ గేయం పట్ల అవమానకరంగా వ్యవహరించారని ఆరోపించారు. దేశభక్తిని చాటాల్సిన వేదికపై జాతీయ గేయానికి గౌరవం ఇవ్వకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో విశిష్ట స్థానం కలిగిన వందేమాతరాన్ని అవమానించినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దేశ ప్రజలకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర



ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు గుజ్జ శ్రీనివాస్‌రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునిగంటి కుమార్, జిల్లా నాయకులు ఎడవెల్లి శశిధర్‌రెడ్డి, నక్క ప్రమోద్, గుర్రం వెంకటేశ్‌గౌడ్, ఆకుల మనోహర్, తాడూరి కిరణ్, సుదమల్ల నాగరాజు, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీ భద్రత...

## డీసీపీ రాంరెడ్డి స్వయంగా బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన..





సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం): ఈ నెల 19న సుల్తానా బాద్ మండల కేంద్రంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు పక డ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సుల్తానాబాద్ జూనియర్ కళాశాలలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను పెద్ద పల్లి డీసీపీ రాంరెడ్డి ఐపీఎస్ స్వయంగా పరి శీలిం చారు.మంత్రుల పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, పోలీసుల విధుల కేటాయింపు, వాహ నాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అం శాలను డీసీపీ పరిశీలిం చారు.పర్యటన సమయం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులే కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీ సు అధికా రులకు సూచించారు.మంత్రులు పర్య టించే ప్రాంతా ల్లో భద్రతా పరంగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, విధు ల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాల ని డీసీపీ ఆదేశించారు. ముఖ్యంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్ర ణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే కార్యక్రమ ప్రాంగణంలోకి వచ్చే వ్యక్తులు, వాహనా ల పై నిఘా ఉంచడంతో పా టు అత్యవసర పరిస్థి తుల్లో తక్షణమే స్పందించేలా సిబ్బం దిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. మంత్రుల పర్యటన ప్రశాం తంగా, సజావుగా జరిగేలా అన్ని విభాగాల అధి కారులు సమన్వయంతో పనిచే యాలని సూచిం చారు. డీసీపీ వెంట పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సు ల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ తదితర పోలీసు అధికారులు ఉ న్నారు.

# కాలనీల్లో కుక్కలు.. కోతుల స్వైరవిహారం

## రక్షణ కల్పించాలని కమిషనర్ కు వినతిపత్రం

మంచిర్యాల, ఆగస్టు 17 (నినాదం):కుక్కలు, కోతుల బెడదను అరికట్టి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ శ్రీరాంపూర్ ఏరియా కాల నీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశా రు.కాల నీల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నా రులు, సాయంత్రం ఆటల కోసం బయటకు వచ్చే పిల్లల విషయంలో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కుక్కలు ఒక్కసారిగా వెంటపడితే పిల్లలు భయంతో పరుగులు తీయడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొంతమంది పిల్లలపై కుక్కలు, కోతులు దాడి చేసి గాయపరిచిన ఘటనలు చోటుచే సుకున్నాయని స్థానికులు తెలిపారు. చిన్నారుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**షిఫ్టు కార్మికుల వెంటే కుక్కలు..**

శ్రీరాంపూర్ ప్రాంతంలో అనేక మంది కార్మికులు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తుంటారు. తెల్లవారుజామున లేదా అర్ధరాత్రి విధులకు వెళ్లే సమయంలో కుక్కలు గుంపులుగా వెంటపడుతు న్నాయని కార్మికులు వాపోయారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిని కుక్క లు వెంబడిస్తుండటంతో అదుపుతప్పి కిందపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ విధులకు వెళ్లడం తప్పనిసరి అయిన తమకు కుక్కల బెడదతో ప్రతి ప్రయాణం భయంతో సాగుతోందని కార్మికులు పేర్కొన్నారు.

**ఇళ్లపైకి ఎక్కుతున్న కోతులు..**

కోతుల గుంపులు ఇళ్లపైకి ఎక్కి రేకులపై దూకడం, పరస్పరం కొట్టుకోవడంతో ఇళ్ల పైకప్పులు దెబ్బతింటున్నాయని కాలనీవాసులు తెలిపారు. ఆహారం కోసం ఇళ్లలోకి చొరబడే ప్రయత్నం చేయడంతో మహిళలు, వృద్ధులు భయపడుతున్నారని చెప్పారు.
ఇంటి ముందు ఆరబెట్టిన వస్తువులను ఎత్తుకెళ్లడం, ఇంట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడం వంటి ఘటనలతో ప్రశాంతంగా జీవించలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు, వృద్ధుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సి వస్తోందన్నారు.
ఇది కేవలం వీధి కుక్కలు, కోతుల సమస్యగా కాకుండా ప్రజల భద్రతకు సంబంధించిన అంశంగా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు



నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన టీకాలు, ఇతర నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కోతుల బెడదను అరికట్టేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు.కాలనీవాసుల సమస్యలను విన్న మున్సిపల్ కమిషనర్ అన్వేష్ స్పందిస్తూ.. సమస్యను పరిశీలించి, వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బానోతు రాజు నాయక్, వేముల కిరణ్, మద్దపల్లి రవీందర్, రామిల్ల రాజు, గట్టు కార్తిక్, కోరే శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పై బిఆర్ఎస్ ధర్నా

నిర్మల్ ప్రతినిధి,:తానూర్: ఆగస్ట్ 17 ( నినాదం ): కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకురాలు డా పడకంటి రమాదేవి ఆధ్వర్యంలో తానూర్ గ్రామంలో ధర్నా నిర్వహించారు.పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాల ద్వారా లబ్ధి పొందాల్సిన కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు పడకంటి రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని రమాదేవి కోరారు.ఇదిలా ఉండగా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెల్లింపులపై తెలంగాణ హైకోర్టు ఇటీవల మధ్యంతర స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు చెల్లింపులు నిలిపివేయాలని కోర్టు ఆదేశించి నట్లు తెలిపారు.







## ఆర్అండ్‌బీ రోడ్డు హద్దులు తేల్చండి...

### మండల ప్రజావాణిలో దరఖాస్తు...

### మాజీ సర్పంచ్ అన్నమనేని రఘుపతిరావు....



సుల్తానాబాద్, ఆగస్టు 17 (నినాదం): సుల్తానాబాద్ మండల ప్రజా వాణిలో సోమవారం నారాయ ణపూర్ మాజీ సర్పంచ్ అన్నమనేని ర ఘుపతిరావు దరఖాస్తు సమర్పించారు. సుల్తా నాబాద్ మండలంకోదురుపాక ,నారాయణపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోదురుపాక పోవు ఆర్అండ్‌బీ రోడ్డు, సర్వే నంబర్లు 538, 539కు సంబంధించిన హద్దులను నిర్ణయించాలని అధి కారులను కోరారు.రెవెన్యూ రికార్డుల ప్రకారం స ర్వే నంబర్ల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టంగా నిరారించి, భవిష్యత్‌లో ఎలాంటి వివా దాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని రఘుపతిరావు విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 2న పూరి జగన్నాథ్ యాత్ర..

నిర్మల్ ప్రతినిధి, ఆగష్టు 17 (నినాదం ):ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి సెప్టెంబర్ 2 తేదిన పూరిజగన్నాథ్ యాత్ర స్పెషల్ సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఈ బస్సు సెప్టెంబర్ 2 న నిర్మల్ నుండి బయలుదేరి అన్నవరం సత్యనారయణ స్వామీ ఆలయం అర్సవెల్లి సూర్యనారాయణ టెంపుల్. సింహాచలం అప్పన్న శ్రీ కూర్మం, కోణార్క్ సన్ టెంపుల్, పూరి జగన్నాథ్ ఆలయం, విశాఖపట్నం, ద్వారక తిరుమల మొదలగు పుణ్యక్షేత్రములు దర్శించుకొని సెప్టెంబర్ 7 న నిర్మల్ చేరుకొనును.ఛార్జి ఒకరికి 6400/- రూ!! లు ఉంటుందని 6 రోజుల యాత్ర ఉంటుందని భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే భరించుకోవాలని డిపోమేనేజర్ తెలిపారు.కార్తీక మాసంలో పవిత్ర పుణ్యక్షేత్రాలను దర్శించికొవలని ఆసక్తి కలవారు మీ మొబైల్ ఫోన్ లో కాని లేదా మన నిర్మల్ బస్టాండ్ లో గల రిజర్వేషన్ కౌంటర్ లో గాని ముందుగా సీట్లు బుక్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9959226003, లేదా 7382842582, లో సంప్రదించాలని ఆయన తెలిపారు.




## బెస్తావార్పేట్ వార్డ్ నెంబర్ 25 లో రెండవ రోజు విజయవంతంగా కోతుల పట్టివేత సాగింది.



నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 17 ( నినాదం): నిర్మల్ పట్టణంలోని బెస్తవార్పేట్ లో నిర్వహించిన ప్రత్యేక కోతుల పట్టివేత కార్యక్రమంలో మొత్తం 56 కోతులను పట్టుకొని రంగులు చల్లి కవ్వాల్ అటవీ ప్రాంతానికి సురక్షితంగా తరలించా రు.పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ లక్కాకుల హరీష్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మరియు కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఓబీసీ సాధికారతే లక్ష్యం..

# బీజేపీ మోర్చా కార్యవర్గంలో కీలక తీర్మానాలు!

కాంగ్రెస్ వైఖరిపై కందుల సంధ్యారాణి ధ్వజం..

మోదీ ప్రభుత్వ పథకాలను ప్రతి బీసీ కుటుంబానికి చేరేలా కృషి చేయాలని పిలుపు





గోదావరిఖని ఆగస్టు 17 (నినాదం): బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఓబీసీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, రాజకీయ ప్రాతినిధ్యం, విద్య--ఉపాధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కె. లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

కాంగ్రెస్‌పై కందుల సంధ్యారాణి విమర్శలు

సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సమాజానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల హక్కులను పక్కనబెట్టి ముస్లిం రిజర్వేషన్లకు ప్రాధాన్యం ఇవ్వడం కాంగ్రెస్ విధానమని ఆరోపించారు.

తెలంగాణలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఓబీసీలకు తగిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కలేదని ఆమె విమర్శించారు.

మోదీ పాలనలో ఓబీసీలకు ప్రాధాన్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ వర్గాల సాధికారత కోసం అనేక కీలక చర్యలు చేపట్టిందని సంధ్యారాణి వివరించారు. పీఎం విశ్వకర్మ యోజన, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా వంటి చర్యలు ఓబీసీ వర్గాల అభ్యున్నతికి దోహదపడుతున్నాయని తెలిపారు.

రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో ఓబీసీ సమాజానికి మరిన్ని అవకాశాలు కల్పించడమే బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రతి బీసీ కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరాలి

కేంద్ర ప్రభుత్వం ఓబీసీ వర్గాల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, విద్యా–ఉపాధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు.

ఓబీసీ సమాజ హక్కుల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధి కోసం భవిష్యత్ కార్యాచరణను మరింత పటిష్టంగా రూపొందించాలని ఆమె సూచించారు.

ఓబీసీ హక్కులు, అభివృద్ధిపై కీలక తీర్మానాలు

సమావేశంలో ఓబీసీ వర్గాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక సంక్షేమం, హక్కుల పరిరక్షణ తదితర అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ మోర్చాను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతంపై దృష్టి

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గాజుల ముఖేష్, ప్రభాకర్ యాదవ్, జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, నారాయణ, రఘురామయ్య, సంజయ్, సుజాతతో పాటు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబీసీ సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరింత కార్యాచరణతో ముందుకు సాగాలని సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు.

---

## రామాలయ పునర్నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఏమ్మెల్యే పవర్ రామారావు పటేల్

విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం:ఎమ్మెల్యే









నిర్మల్ ప్రతినిధి,లోకేశ్వరం : ఆగష్టు 17 (నినాదం ):లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో శ్రీ రామాలయ పునర్నిర్మాణ పనులకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ శంకుస్థాపన చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన నిధులు రూ.40 లక్షలతో చేపట్టనున్న ఆలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసానికి ప్రతీకలైన ఆలయాల అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు.

**విద్యార్థుల కోసం క్రీడా ప్రాంగణం ప్రారంభం**

గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

**విద్య, వైద్యం, సాగునీటికి అధిక ప్రాధాన్యం..**

నియోజకవర్గ అభివృద్ధిలో విద్య, వైద్యం, సాగునీరు ప్రధాన అంశాలుగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

రాజుర గ్రామానికి సంబంధించిన రోడ్ల మరమ్మతులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, గోవింద్ చెరువు మరమ్మతులు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

**ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలి...**

పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు డైనింగ్ హాల్ అవసరాన్ని కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు**

రాజుర గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామంలో రహదారులు, సాగునీరు, తాగునీరు, విద్య, పాఠశాల మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టి రాజుర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



